

డీఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన ట్రైనీ ఎస్ఐలు

విశాలాంధ్ర - నర్సీపట్నం : రావికమతం మండలం వి.పొన్నవోలు గ్రామా నికి చెందినటు వంటి నాని, దుర్గాప్రసాద్ లు అనంతపురంలో 2024 గా సెలెక్ట్ అయి, శిక్షణ పూర్తి చేసుకొని నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా రిషి విద్యాసంస్థల కరస్పాండెంట్ సతీష్ మాస్టర్ తో కలిసి, పోలీస్ అంటే ఫ్రెండ్లీ, నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్స్ గా పోలీస్ వ్యవస్థ పట్ల నిబద్ధతతో, నిర్వహించే వృత్తి పట్ల అంకిత భావంతో, ఎలాంటి ఒత్తిళ్లకు తలఒగ్గకుండా నీతి, నిజాయితీతో వ్యవహరిస్తూ పోలీస్ వ్యవస్థలోనే అత్యున్నతమైన పదోన్నతులు చేపట్టాలని మచ్చలేనిపోలీస్ అధికారిలుగా మీరు ఎదగాలని, తగు సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కోన సతీష్ పాల్గొన్నారు

నూతన మోటారు యాక్టు చట్టం రద్దు చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : ప్రభుత్వ ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి పథకం కింద ఆటోలు, ప్రవేటు ఫైనాన్స్ నుండి అప్పులు తీసుకొని మారుమూల గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేస్తూ ప్రభుత్వాలకు కోట్లరూపాయలు పన్నులు చెల్లిస్తూ తమ కుటుంబాలను పోషిస్తున్న డ్రైవర్లకు కంటి మీద కునుకు లేకుండా చేసే నూతన మోటారు యాక్టు చట్టం- 106 (1), (2)ను వెంటనే రద్దు చేయాలని ఏ.పి. ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఎ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వడ్డాది జంక్షన్ సినిమా హాలు వద్ద శ్రీదేవి ఆటోసంఘం కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంపై పునరాలోచన చేయాలన్నారు చంద్రబాబు అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్స్ మోటారు కార్మికులకు వాహనమిత్ర 15 వేల రూపాయలు ఇస్తామని, భారీగా జరిమానాలు పెంచే జి.ఓ. నెం.21, 31 రద్దు చేస్తామని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు చేస్తామనిహామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 8 నెలలు దాటినా ఒక్క హామీ కూడా అమలు చేయకుండా డ్రైవర్లను నమ్మించి మోసం చేశారుఅన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా నాయకులు వాయిబోయిన శేఖర్, ఆటో కార్మికులు, తోట నూకరాజు, కాసుల రమణ, సిరా మావుళ్ళు, సుంకర రాము,గణేష్, తాడి శ్రీను, తోట అప్పారావు పాల్గొన్నారు.

పిల్లలపై లైంగిక వేధింపులు జరక్కుండా చూసుకోవలసిన బాధ్యత అందరిదీ

విశాలాంధ్ర - అనకాపల్లి : పిల్లలపై లైంగిక వేదింపులు జరుగకుండా వారిని జాగ్రత్తగా చూసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. పి.రవికుమార్ తెలిపారు. మంగళవారం వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం లో పిల్లలపై లైంగిక వేదింపులు ఏ విధంగా నివారించాలి అనే అంశంపై ఒక్క రోజు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ. పిల్లలపై లైంగిక దాడులు జరగకుండా చూసుకోవడం మనందరి భాద్యత అని తెలిపారు. లైంగిక దాడులకు పాల్పడిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించడం జరుగుతుందని తెలిపారు. లైంగిక వేదింపులపై పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని, అపరిచితులతో జాగ్రత్తగా మసలుకొనేటట్లు జాగ్రత్తలు తెలియజేయాలని తెలిపారు. ఎన్.సి.డి. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. .జె. ప్రశాంతి మాట్లాడుతూ. పిల్లలపై లైంగిక దాడులు జరగకుండా చూసుకోవడం తల్లి తండ్రుల భాధ్యతే కాకుండా మన అంధరి భాద్యత అని దీనిపై సమాజం అవగాహణతో వుండాలని తెలియజేశారు. పిల్లలకు గుడ్ టచ్- బేడ్ టచ్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి ట్రైనర్ ఉదయ్ కుమార్ , సైకాలజిస్ట్ బి. నాగ రాజు మాట్లాడుతూ. ఈ రోజుల్లో పిల్లలు పలు లైంగిక వేదింపులకు గురి అవుతున్నారని, వీటి నుండి పిల్లలు ఏ విధంగా అప్రమత్తంగా వుండాలని వివ రించారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు వుండేవని, నేడు స్వతంత్ర కుటుంబాలుగా జీవించుట వలన పిల్లల మానసిక ఎదుగుదలకు సరైన విషయాలు భోదించేవారు లేకపోవటం జరుగుతుందన్నారు. పిల్లలకు ఏది మంచో ఏది చెడో ఉపాధ్యాయులు కూడా తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, మహిళా భివృద్ధి , శిశు సంక్షేమ శాఖ సి.డి.పిఓ. లు, గవర్నమెంట్ మెంటల్ హెల్త్ హాస్పిటల్ సిబ్బంది, సైకియాట్రిస్ట్ డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్ వెన్షన్ పిడియాట్రిషియన్, మెడికల్ ఆఫీసర్ , డిఈఐసి మేనేజర్ మరియు వైద్య ఆరోగ్య శాఖా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నివారణే అందరి లక్ష్యం

విశాలాంధ్ర - మాకవరపాలెం : క్షయ వ్యాధి నివారణే అందరి లక్ష్యం కావాలని క్షయ నివారణ జిల్లా అధికారులు రామకృష్ణ, అయ్యప్ప సూచించారు. స్థానిక పిహెచ్సిలో మంగళవారం వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ జిల్లాలో 3 క్షయ రహిత పంచాయతీలను గుర్తిం చామన్నారు. అవగాహనతో క్షయ వ్యాధిని దూరం చేయొచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సీతారామలక్ష్మి, చరిష్మ, ల్యాబ్ టెక్నీషియన్ సుధీర్ పాల్గొన్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - యలమంచిలి : మండలంలోని ములకలాపల్లి గ్రామం మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సి.ఎస్.ఆర్‌లో భాగంగా పులపర్తి గ్రామంలో గల జెడ్.పి.హైస్కూల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కృష్ణాపురం, లక్కవరం, గుండ్రుబిల్లి, పులపర్తి గ్రామాలలో గల విద్యార్థిని, విద్యార్థులు అందరికీ టెస్టులు చేసి ఉచితముగా మందులు ఇవ్వడం జరిగిందని ఫ్యాక్టరీ సీనియర్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) బి. రామస్వామి అన్నారు. ఈ కార్యక్రమానికి 325 మందికి టెస్టులు చేసి ఉచితముగా మందులు ఇవ్వడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాంబమూర్తి మూర్తి, డాక్టర్ మేఘన, డాకర్ట్ నరేష్, ధనుం జయ్, ఇతర సిబ్బంది, ఫ్యాక్టరీ సీనియర్ జీఎం బి రామ స్వామి, సినియర్ డి.జి. ఎం (పి.అండ్.ఎ) ఎల్. శ్రీనివాసరావు, ఓ. హెచ్. సి ఇన్ ఛార్జ్ రాజు, సి. ఎస్. ఓ.డి. వెంకటరావు, ఆయా పాఠ శాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఇతర టీచర్స్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - యలమంచిలి : 33/11 కెవి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి రాంబిల్లి రూరల్ ఫీడర్ సంబంధించి లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సోమలింగపాలెం, కట్టుపాలెం, రామారాయుడు పాలెం, యలమంచిలి వ్యవసాయ కనెక్షన్ లు, యర్రవరం వ్యవసాయ కనెక్షన్ లు, కొత్తపాలెం వ్యవసాయ కనెక్షన్ లకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, అవకాశం ఉన్న చోట ఉదయం 2 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు వృత్తుకృత్వ పోటీలు



విశాలాంధ్ర - పాయకరావుపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వృత్తుత్వ పోటీలు నిర్వహించారు. ఈవ్ టీజింగ్, చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పురుషోత్తం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ప్రపంచాన్ని చక్కదిద్దే వనితలుగా ఉండాలి

మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బూసి పరమేశ్వరి

విశాలాంధ్ర - పరవాడ : గౌరవప్రదమైన జీవితం దాతృత్వం కాదని.. 'ఇది మన హక్కు - అందుకే పోరాడుదాం' అనే నినాదంతో మహిళలు ముందుకు సాగాలని మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా కార్యదర్శి బూసి పరమేశ్వరి అన్నారు. మహిళలు వంటింటి కుందేలుగా కాకుండా ప్రపంచాన్ని చక్కదిద్దే వని తలుగా ఉండాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశపాత్రునిపాలెంలో మంగళవారం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవస్థ, చట్టాలు మహిళల భద్రతకు సంబంధించిన గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే అంశాలు వివరించడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే 100, 181, 1098 వంటి సహాయ హెల్ప్ లైన్ నెంబర్లపై ప్రభుత్వాలు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లోనూ పట్టణాల్లోనూ బడి గుడి దగ్గరలోనే విచ్చలవిడిగా మద్యం దుకాణాల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, దీంతో ఎంతోమంది మహిళలు కామాందుల వేధింపులకు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మద్యం దుకాణాలను గ్రామాలకు దూరంగా ఉండే విధంగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించని పక్షంలో మద్యం షాపులపై రాష్ట్ర మహిళా సమాఖ్య పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా నాయకులు సరస్వతి, తులసి, మున్ని, కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బకాయిలు తక్షణమే చేల్లించాలి

విశాలాంధ్ర - దేవరాపల్లి : గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు చేల్లించ వలసిన బకాయిలు వెంటనే చేల్లించాలని,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మి సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి.వెంకన్న మంగళవారం డిమాండ్ చేసారు.దేవరాపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఆకులు పట్టు కొని వినూత్న రీతిలో అందోళన చేసారు,బకయిలైన చేల్లించండి! కడుపు నిండా తిండి అయిన పెట్టండి! అంటూ నినాదాలు చేశారు,గత ఐదు వారాలు నుండి బకాయిలు చేల్లించక పోవడంతో కూలీలు పస్తులు ఉండవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. ఉపాధి హామీ పనులకు బకాయిలు చేల్లించక పోవడంతో కూలీలు గ్రామాలు వదిలి పొట్ట కూటి కోసం వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు,కావాలనే నరేంద్ర మోదీ ప్రభుత్వం కూలిలకు సకాలంలో బిల్లులు చేల్లించడం లెదన్నారు.గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్లో నిధులు కోత విదించి మేటిరియల్ చార్జీలు పెంచేసారని, వెంటనే ఈసంవత్సరం సమ్మర్ ఎలవెన్సు 30 శాతం ఇవ్వాలని మేడికల్ కిట్టులు,టెంట్లు,తట్టా,గునపావము, ఇవ్వాలని ప్రతి కుటుంబానికి రెండు వందలు రోజులు పని ఆరు వందలు కూలీ ఇవ్వాలని ట్రావిలింగ్ ఎలవెన్సు ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఈ సమస్యలు పరిష్కారం కోరకు ఈనెల 12 న ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టి నెహ్రూ చౌకవద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వెంకన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గోన్నారు.

అనకాపల్లి - అచ్చుతాపురం రోడ్డు విస్తరణ సర్వే పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

విశాలాంధ్ర - మునగపాక : అనకాపల్లి - అచ్చుతాపురం రోడ్డు విస్తరణ సర్వే పనులు వేగవంతం చేయాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. అనకాపల్లి బైపాస్ జంక్షన్ వద్ద రెవెన్యూ, ఆర్ అండ్ బి, వీఎంఆర్డీఏ శాఖల ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణలో భాగంగా నిర్వహిస్తున్న సర్వే పనులను కలెక్టర్ విజయ కృష్ణన్ మంగళవారం పరిశీలించారు.ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు.అలాగే విస్తరణలో భాగంగా భూముల కోల్పోయే వారికి ప్రభుత్వం తగిన న్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీవో అయేషాబేగం ,వీఎంఆర్డీఏ, ఆర్ అండ్ బి,రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

వైభంగా శ్రీ దుర్గమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలోని టెక్కలిపాలెం పంచాయతీ, టీ జంగాలపాలెం గ్రామంలో గ్రామ ప్రజలు ఆరాధ్యదైవమైన శ్రీ దుర్గమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరిగింది. ఉదయం 5 గంటల నుండి అమ్మవారికి ధూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు.అత్యధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమ, వీరలు తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి స్వామి గరిడీలతో, చిటికెల భజనలతో, తీన్మార్ డప్పులతో, భారీ మందు గుండు సామగ్రితో, పలు సంస్కృతిక కార్యక్రమాలతో వైభవంగా తీర్థ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్రసాద్, వార్డ్ మెంబర్ అనకాపల్లి సోంబాబు, అనకాపల్లి శ్రీనివాసరావు, అచ్యుతరావు, చిన సోంబాబు, అనకాపల్లి పైడి లింగం, అనకాపల్లి వెంకటరమణ, గ్రామ పెద్దలు, ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని తురువోలు గ్రామంలో గత ఆదివారం అర్ధరాత్రి చొక్కాకుల భాగంతులు కంచి రాము లకు చెందిన రెండు పూరిల్లులు దగ్ధమవటంతో ఈ విషయాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు దృష్టికి తీసుకురాగా అయన వెంటనే స్పందించి ఒక్కొక్కరికి పదివేలు చప్పున ఇరవైవేలు తమ సొంత నిధులుతో బాధితులకు ఆర్థిక సాయం అందచేశారు ఈసందర్భంగా ఆయన బాధితు కుటుంబాలను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆ ప్రమాదంలో బూడి దైనా బ్యాటరీ ట్రై సైకిల్ గురించి దివ్యాంగుడు బూడి దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి ఈవిషయాన్ని జిల్లాకలెక్టర్ దృష్టికి తుసుకువెళ్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు యంపిపి కూరచా జయమ్మ నారాయణమూర్తి వైస్ యంపిపి ధర్మిశెట్టి స్వాతి కొండబాబు మట్టా అప్పారావు లాలం శివకుమార్ కోటకల అరుణకుమార్ చొక్కాకుల వెంకీనాయుడు ముర్రుకోటి పాత్రునినారాయణమూర్తి స్వర్ల అప్పలనాయుడు కాటిపాము రాజుబాబు పోసార లక్ష్మణ తదితరులు పాల్గున్నారు

పాల ప్రగతి కేంద్రాలు పేరుతో కసింకోట ఎస్‌బిఐలో రూ.40 లక్షలు టోకరా!

విశాలాంధ్ర - గొలుగొండ : అనకాపల్లి జిల్లా కసింకోట మండలంలో పాల ప్రగతి పేరుతో వెలుగులో జరిగిన 40 లక్షల అక్రమాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలని ప్రజా సంకల్ప వేదిక (ఆర్టిఐ) రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి డిమాండ్ చేశారు. దీనిపై అనకాపల్లి అనకాపల్లి ప్రాజెక్టు డైరెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా కసింకోట మండలం ఎంపిక చేసి వెలుగు మండలంలో 8 గ్రామ సంఘాలను ఎంపిక చేసి ఒక్కొక్క సంఘానికి ఐదు లక్షల చొప్పున 40 లక్షల మంజూరు చేసి కసింకోట ఎస్బిఐ ద్వారా 2016లో అంది ంచారు. ఒక్కొక్క గ్రూపుకు సబ్సిడీ కింద 1,75,000 రూపాయలు మంజూరు చేశారు. అప్పటిలో పనిచేసిన వెలుగు సిబ్బంది బ్యాంకు సిబ్బందితో కలిసి రుణాలు పక్కదారి పట్టించారు. ఈ విషయం ఆర్టిఐ ద్వారా వెలుగు చూసింది. రుణాలు అందించి 10 ఏళ్ళు గడుస్తున్న సభ్యుల నుండి రికవరీ జాడ కాన రాలేదు. ఎస్బిఐ అధికారులు నోటీసులు జారీ చేస్తే మేము రుణాలు తీసుకోలేదని సమాచారం ఇచ్చినట్లుగా తెలిసింది. వెలుగులో ఇదంతా చీకటి ఒప్పందాలు చేసుకొని ఈ ప్రాజెక్టు నడిపారని అనుమానం తలెత్తుతుంది. సామాన్య ప్రజలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకు అధికారులు అనేక కొర్రీలు చేస్తారని అటువంటిది 40 లక్షలు రుణాలు ఇచ్చి ఏ విధంగా వదిలేసారు బ్యాంకు అధికారులు సమాధానం చెప్పాలని నరసింహమూర్తి ప్రశ్నించారు.

గ్రామ అభివృద్ధికి ఆక్వా పరిశ్రమ సహకరించాలి

విశాలాంధ్ర -యస్.రాయవరం : మండలంలో రేవు పోలవరం సమీపంలో ఉన్న సాయి మైరైన్ రొయ్యల పరిశ్రమ గ్రామ అభివృద్ధికి సహకరించాలని రేవుపోలవరం ,కొత్త రేవుపోలవరం గ్రామస్తులు కంపెనీ మేనేజర్ రఘుకు వినతిపత్రం అందజేశారు . కంపెనీ గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని గ్రామంలో చేయవలసిన అభివృద్ధి పనులు పైదృష్టి సాధించాలని అన్నారు. స్థానికులకు ఉపాధి కల్పన సరైన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కంపెనీలో వినియోగించే నీరు బయటకు విడుదల చేయకుండా చర్యలు చేపట్టాలని కోరారు దుర్వాసన అరికట్టాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోలమాంబ అమ్మవారి పండగ

విశాలాంధ్ర - పరవాడ : ఈ.భోనంగిలో శ్రీ పోలమాంబ అమ్మవారి పండగను మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. అమ్మవారిని ధర్శించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే సోదరుడు పంచకర్ల ప్రసాద్, సర్పంచ్, జనసేన మండల పార్టీ నాయకుడు బొద్దపు శ్రీనివాస్, తెలుగుదేశం మండల పార్టీ నాయకుడు వియ్యపు చిన్న, జనసేన జిల్లా కార్యదర్శి బుగిడి రామగోవిందరావు తదితరులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడిశెట్టి అప్పారావు, పంచకర్ల మణికంఠ, వెన్నెల నర్సింగరావు, బొండా శ్రీనివాసరావు, మేడిశెట్టి బాలాజీ నాయుడు, కోమటి కరుణ కుమార్, వర్రి పరదేశినాయుడు, చందక కృష్ణ, దాముంరోతి నర్సింగరావు, దాముంరోతి నాగేశ్వరరావు, గొల్లవిల్లి గంగరాజు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర – చోడవరం : మార్చి 4, చోడవరం జడ్పీ గర్ల్స్ హై స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంగళవారం మిడ్ డే మీల్, శానిటేషను కార్మికులు, స్కూలు ఉపాధ్యా యులు, హెచ్ఎం గారు రామిరెడ్డి గారి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అణగారిన వర్గాలు, మహిళల కోసం సావిత్రిబాయి పూలే చేసిన త్యాగాలను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం, మిడ్ డే మీల్ రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి, మండల నాయకులు బుచ్చి రాజమ్మ, సానిటేషన్ కార్మికుల యూనియన్ మండల నాయకురాలు దేవి, ఉమా, అమ్మాజీ మేడం, రమణ మేడం పాల్గొన్నారు.

విద్యార్ధులకు అల్పాహారం అందజేసిన కొల్లేరు ఐటిఐ నిర్వాహకులు

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో పెదబోదు గల్లం హైస్కూలులో గత 45 రోజులనుండి నిర్వహిస్తున్న పదవతరగతి అదనపు తరగతులకు విశేష స్పందన లభిస్తుంది.ప్రతీరోజూ రాత్రివేళ ఎనిమిది గంటల వరకు ఉపాధ్యాయుల పర్యవేక్షణ లో నిర్వహిస్తున్న ఈ తరగతుల్లో వెనుకబడిన విద్యార్థుల పై ప్రధాన దృష్టి సారిస్తున్నారు. చదువుతో పాటు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.దీనిలో భాగంగా హెచ్.ఎమ్ చోడిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి చినగుమ్ములూరు కొల్లేరు ఐటిఐ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ బి.గోపాలరాజు,ట్రైనీ ఆఫీసర్ మందపాటి కృష్ణ, ఇన్ ఛార్జ్ శ్రావణిశిరీష ,సూర్య,అరుణ్ కుమార్ ,మరియు ఐటిఐ విద్యార్థులు ఔదార్యంతో విద్యార్థుల కు రుచికరమైన అల్పాహారాన్ని అందించారు. మంగళవారం మెగా గ్రాండ్ పరీక్షల కు సంబంధించి ఎస్.ఫల్గుణ రావు ఇంగ్లీష్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు , ఎ.వి.ఎల్.ఎన్ కుమారి, చిన్నారావు, రమేష్ బాబు,,శ్రీదేవి పాల్గొన్నారు.

ఈ నెల 18న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలపై చలో విజయవాడ : గూనూరు వరలక్ష్మి

విశాలాంధ్ర - చోడవరం : మధ్యాహ్నం భోజనం పథకం మహిళా కార్మికులు న్యాయమైన సమస్యలపై ఈనెల 18న చలో విజయవాడ నిర్వహించినట్లు మిడ్ డే మిల్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వరలక్ష్మి మంగళవారం మీడియాకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు రూ.3000 లు వేతనమిస్తూ వెట్టి చాకిరి చేయించు కుంటుందని, పథకం ప్రారంభించి 23 ఏళ్లు అవుతున్నప్పటికీ కార్మికుల జీతాల్లో మార్పులు లేవని, ధరలు పెరుగుతున్న వేతనాలు పెరగటం లేదని అన్నారు. ఒకవైపు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయిని, వండుతున్న పిల్లలకు ఇస్తున్నటువంటి మెనూ ఛార్జెస్ పెంచడం లేదని, మెనూల మార్పుల పేరుతో కార్మికులపై అధిక భారాన్ని మోపుతున్నారని, కానీ డబ్బులు మాత్రం పెంచడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి మెనోచార్జెస్ పెంచడంతోపాటు వేతనాలు కూడా పెంచాలని కోరారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కార్మికులను అక్రమంగా తొలగిస్తున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వంగానీ, అధికారులు గానీ స్పందించడం లేదని, ఎన్నిసార్లు అధికారులు దృష్టి తీసుకెళ్లిన నిమ్మకు నిరెత్తి వింటున్నారే తప్ప కార్మికులను తొలగించకుండా ఉండటం లేదని అన్నారు. అలాగే ప్రమాదాలు జరుగుతున్నప్పుడు కనీసం ఇటువంటి ప్రమాద బీమా సౌకర్యాలు లేకపోవడం వల్ల చేతి చమురు వదిలించుకుంటూ వైద్యం చేయించుకుంటున్నారని,కొంతమంది కార్మికులైతే ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ సమస్యలు పరిష్కారం చేయాలని ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18వ తేదీన జరగబోవు చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్ర దం చేయాలని కార్మికులను కోరారు.

ఆశ వర్కర్లు సమస్యలు పరిష్కరించాలి

విశాలంధ్ర - అచ్యుతాపురం : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని అచ్చుతాపురం, హరిపాలెం పి హెచ్‌సి వైద్యాధికారులకు ఆశ వర్కర్లు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కె. సోము నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా కనీస వేతనాలు అమలు చేసి ఒప్పంద జీవోలను అమలు చేయాలన్నారు. ఆరోగ్య రంగానికి బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు మంగమ్మ, దుర్గ, సరోజినీ, సూర్యలక్ష్మి పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్.ఎ.ఎమ్.పి. పథకం ద్వారా ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు జి. నాగరాజారావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ. అనకాపల్లి జిల్లా లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందుటకు ఆర్.ఎ.ఎమ్.పి. పథకం ద్వారా వ్యవస్థాపకత, నైపుణ్య అభివృద్ధి (Enterpreneurship Cum Skill Development) పై శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఎంఎస్ఎంఈ (సూక్ష్మ,చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు) ఎ.పి.ఎం.ఎస్.ఎం.ఇ. అభివృద్ధి సంస్థ వారి ద్వారా గుర్తింపు పొందిన శిక్షణ సంస్థ ట్రెండ్జ్ ఐ టి వారిచే నిర్వహించబడునని ఆయన తెలిపారు. ఎంటర్ప్రిన్యూర్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా పై నెల రోజులు ఉచిత శిక్షణ ఇవ్వబడునని, స్వయంఉపాధి ద్వారా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమమన్నారు. కావున ఈ శిక్షణ కార్యక్రమం అందరూ సద్వినియోగం చేసుకొని, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ పొంది, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించుటకు అవసరమైన అవగాహన, ప్రాజెక్ట్ ప్రిపరేషన్, పథకాల వివరాలు, మార్కెట్ పై అవగాహన కలిగి, తద్వారా ఉపాధి పొందవచ్చునని ఆయన తెలిపారు.ఈ శిక్షణ తరగతులు అనకాపల్లిలో ట్రెండ్జ్ ఐ టి, 12-46 మాక్స్ షాపింగ్ మాల్ పైన, 3 వ ఫ్లోర్, ఉషాప్రైమ్ పక్కన, కాంప్లెక్స్ దగ్గర మరియు చోడవరం ట్రెండ్జ్ ఐ టి , 5-20, లక్ష్మి పురం రోడ్, వేంకటేశ్వరస్వామి గుడి ఎదురుగా కల కేంద్రాలలో మార్చ్, 2025, 8వ తేదీ నుండి నిర్వహించబడునని తెలిపారు. అనకాపల్లి సెంటరుకు సంబంధించి 9502166626, 9948519782 నెంబర్లలోను, చోడవరం సెంటరుకు సంబంధించి 7386084548, 7799883952 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. కావున ఈ ఉచిత శిక్షణ కు హాజరు కాదలచిన 18 నుండి 58 సంవత్సరాలు వయస్సు కలిగి,ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, కులధ్రువీకరణ పత్రం, తెల్లరేషన్ కార్డు తీసుకొని మార్చి 5వ తేదీనుండి సంప్రదించాలని ఆయన తెలిపారు.

సాల్వియాస్ ఫార్మా పరిశ్రమను తెరిపించాలి

విశాలాంధ్ర - అచ్యుతాపురం : కార్మికులకు ఇవ్వవలసిన మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని, పరిశ్రమను తెరిపించాలని లేబర్ కమిషనర్‌కి సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము మాట్లాడుతూ ఫార్మ పరిశ్రమ అర్థాంతరంగా మూసివేయడంతో 60 మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా చట్ట వ్యతిరేకంగా కంపెనీ మూసివేయడం అన్యాయమన్నారు. కార్మికులకు రావాల్సిన మూడు నెలలు బకాయి జీతాలు, చట్ట ప్రకారం రావలసిన అన్ని బకాయిలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం, లేబర్ అధికారులు స్పందించి పరిశ్రమను తెరిపించి కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాగేషు, హరి పాల్గొన్నారు.

జగనన్న అర్బన్ హౌసింగ్ లే అవుట్‌లో విఎంఆర్డిఏ ముసుగులో గ్రావెల్ దందా

విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలోని పైడివాడ అగ్రహారం గ్రామంలో జగనన్న అర్బన్ హౌసింగ్ లే అవుట్ లో వి ఎం ఆర్డిఏ ముసుగులో గ్రావెల్ దందాచేస్తున్నారు. గ్రామానికి చెందిన నేతలు కొందరు కొండలు తవ్వి గ్రావెల్ ను అమ్ముకొని జేబులు నింపుకుంటున్నారు. ఈ విషయమై అదే గ్రామానికి చెందిన కొందరు స్థానిక విలేకరులకు సమాచారం అందించడంతో అక్కడకు చేరుకొని విషయాన్ని ఆరా తీయగా గత వైఎస్ఆర్ ప్రభుత్వం ఆ పంచాయతీలో వైఎస్ఆర్ కాలనీలు ఏర్పాటు చేయడం ఆ కాలనీ కి సంబంధించి నిర్మాణంలో అవసరమైన గ్రావెల్ కోసం వి ఎం ఆర్ డి ఏ అనుమతులతో మూడు జెసిబి లు,సుమారు 10 లారీలకు అనుమతులు కూడా జారీ చేసినట్లు తెలిపారు. అయితే తహసీల్దార్ మైనింగ్ అధికారులకు రాసిన పత్రం పట్టుకొని, తమకు అనుమతులు ఉన్నాయని గ్రావెల్ అక్రమ దందాదారులు విలేకరులను బురిడీ కొట్టే ప్రయత్నం చేసారు. గ్రావెల్ ఎక్కడ నుండి తవ్వాలి, ఏ కొండ నుండి ప్రాంతం నుంచి తవ్వాలి,ఎంత లోతు త్రవ్వాలి అన్న విషయాలపై పూర్తి సమాచారం లేకపోవడంతో స్థానికులు కొందరు ఇదే అదునుగా కొండలను సుమారు 20 అడుగుల లోతు వరకు తవ్వి జగనన్న లే అవుట్ లను ధ్వ%శీ%సం చేయడమే కాకుండా గ్రావెల్ను తమ సొంత పనులకు ఉపయోగిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై స్థానిక తాసిల్దార్ ను విలేకరుల వివరణ కోరగా గతంలో వైయస్ఆర్సీపీ కాలనీ నిమిత్తం కొందరు అనుమతులు కోరిన పిమ్మట ఆర్ సి ప్లాట్లు అభివృద్ధికి గ్రావెల్ కోసం మైనింగ్ అధికారులకు అనుమతుల కోసం లేఖ రాసినట్లు స్పష్టం చేసారు.తాను ఎవరికి అనుమతులు ఇవ్వలేదన్నారు.

మాడుగులలో ఘనంగా మోదకొండమ్మ తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర - వి. మాడుగుల : మాడుగుల శ్రీమోద కొండమ్మ తీర్థ మహోత్సవం మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. తెల్లవారుజాము నుండి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఎడ్ల పరుగు పందాలు, నేలవేషాలు, చిటికెల డ్యా న్సులు, కంజరీ డాన్స్‌లు, తప్పెటగుళ్ళు ఏర్పాటు చేశారు. తీర్థం సందర్భంగా మాడుగులలో సందడి నెలకొంది.

6వ తేదీన విజయవాడలో బీసివై పార్టీ రాజకీయ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - నర్సీపట్నం : ఈ నెల 6 తేదీన విజయవాడలో భారత చైతన్య యువజన పార్టీ (బీసివై పార్టీ) శిక్షణా తరగతులు జరుగుతాయని బీసివై పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ జోగ చంద్రమౌళి ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్టీఆర్ కాలనీలో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే బీసివై పార్టీ శిక్షణ తరగతులకు పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ హాజరవుతారన్నారు.నూతన కమిటీ ఏర్పాటు చేస్తారన్నారు. అనకాపల్లి జిల్లా మరియు నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో ఆసక్తి కలిగిన యువత శిక్షణ తరగతులకు హాజరు కావాలని చంద్రమౌళి కోరారు.

గ్రామ దేవతల పండగ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ, తానాం గ్రామాల్లో ఈ నెల 9 నుంచి 11 వ తేదీ వరకు జరుగనున్న గ్రామ దేవతలు పైడిమాంబ, పరదేశిమాంబ అమ్మవారి పండగల ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ మేరకు పండగలకు సంబంధించిన గోడ పత్రికలను ఆయా గ్రామాల నేతలు మంగళవారం ఆవిష్కరించారు. పరవాడలో పైడిమాంబ అమ్మవారి ఉత్సవ గోడ పత్రికను సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, ఎంపీటీసీ పైల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, పైలా సన్యాసిరావు మాస్టర్, రెడ్డి శ్రీను, తానాంలో పరదేశిమాంబ అమ్మవారి ఉత్సవ గోడపత్రికను మాజీ జెడ్పీటిసి పైల జగన్నాధ రావు, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, మాజీ సర్పంచ్ పైల రామారావు, నాయకులు గొరుపూటి కన్నంనాయుడు, వగ్రి పరదేశి నాయుడు, గొరుపూటి సన్యాసిరావు తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్లు, ఉత్సవ కమిటీ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ మండల కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : అనకాపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం పంచ వృత్తుల సంక్షేమ సొసైటీ రి. నెం. 144/23 జిల్లా కార్యవర్గం ఆదేశాల మేరకు బుచ్చయ్యపేట మండలం విశ్వబ్రాహ్మణ మండల కమిటీ ఏర్పాటు చేయడమైనది. మంగళవారం రాజాం గ్రామ మరిడిమాంబ ఆలయం వద్ద మండల కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా. చోడవరం నియోజకవర్గం కన్వీనర్ చుక్కా వెంకట సత్తి రాజు కోకన్వీనర్ పెదపూడి ప్రసాద్ మండల సభ్యులకు సంఘం విధి విధానాలు విశ్వ బ్రాహ్మణులు ఒక ఐక్యతగా ఉండాలని అలాగే మండల కార్యవర్గ సభ్యులు జిల్లా సంఘానికి అనుబంధంగా ఉండాలని తెలిపారు బుచ్చయ్యపేట మండలంలోని గ్రామ సంఘాల సభ్యుల సమక్షంలో కొత్తగా మండల కమిటీని ఎన్నుకోవడం నియమించడం జరిగింది. .. మండల గౌరవ అధ్యక్షులుగా భీమవరపు శ్రీను, మండల సలహా సభ్యులుగా పంతం రామారావు, మండల కన్వీనర్ గా కడియం శ్రీనివాస్, మండల కో కన్వీనర్ గా ఎండపల్లి తులసి రావు, మండల ప్రెసిడెంట్ గా చుక్కా ఆచారి, మండల వైస్ ప్రెసిడెంట్ గా ఎండపల్లి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శిగా చుక్కా లక్ష్మణరావు, మండల సహాయ కార్యదర్శిగా పోలుమూరి ఆనంద్, మండల కోశాధికారిగా పాలవలస భాస్కరరావు, ఏకగ్రీవం గా ఎన్నుకోపడ్డారు. బుచ్చయ్యపేట తురకలపూడి, దిబ్బిడి, కరక, బంగారుమెట్ట. పెదమదిన, గొల్లపాలెం, విజయరామరాజుపేట. చిట్టియపాలెం, గున్నెంపూడి, రాజాం, గొర్లపాలెం, పెదపూడి అగ్రహారం, గంటికొర్లం, కోయిల పిల్లి, గ్రామ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి రూ.50,116 విరాళం

విశాలాంధ్ర - సబ్బవరం : మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి సబ్బవరం మేజర్ పంచాయతీ చినగొల్లలపాలెం గ్రామానికి చెందిన గోంప వెంకినాయుడు రూ. 50,116 ఆర్థిక సహాయం మంగళవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకి నాయుడు కు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, గెద్దం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్, సబ్బవరపు నాగభూషణ్, కోరాడ శ్రీనువాసరావు, చింతల శీను, సింగంపల్లి పైడంనాయుడు(లాయర్), కొల్లి గంగునాయుడు,ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

వేసవికాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర - మునగపాక : వేసవికాలంలో త్రాగునీటి సమస్య తలెత్త కుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామ ఉప సర్పంచ్ కాండ్రే గుల జగన్ తెలిపారు. మండలంలో తిమ్మ రాజుపేట గ్రామములో గ్రామ సర్పంచ్ భీమిశెట్టి మంగళలక్ష్మి కృష్ణారావు సూచన మేరకు వేసవికాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీటిపై పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఉప సర్పంచ్ జగన్ తెలిపారు.

62 పశువులుకు గాలికుంటు నివారణ టీకాలు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలం లో భీమబోయినపాలెంలో 62 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ పాడేరు డిడి నర్సింహులు మంగళవారం పశువులకు టీకాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాది సోకితే పాల దిగుబడి తగ్గడమెగాక అబార్షన్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గాలి కుంటువ్యాధి నివారణ టీకాలును సద్వినియోగం చేసుకోవాలి

పశు వైద్యశాల సహాయ సంచాలకులు ఉషాకుమారి

విశాలాంధ్ర - సబ్బవరం : పాడి రైతులు పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సబ్బవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు ఉషాకుమారి అన్నారు. మండల క్రేంద్రంలో గాలి కుంట వ్యాధి నివారణకు పశువులకు టీకాలు వేయడం ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా ఈ నెల 1 నుండి 30వ తేది వరకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలం లోని పలు గ్రామాలలో పశు సంవర్ధశాఖ ఆధ్వర్యంలో మూడు నెలలు పైబడిన పశువులకి టీకాలు వేస్తారని తెలిపారు. గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. ఈవ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చున్నారు. కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ అరుణ, డాక్టర్ బి. సంధ్య, డాక్టర్ స్వర్ణలత, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - నాతవరం : మంగళవారం నాతవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెడికల్ ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ ప్రసన్న మాట్లాడుతూ పిల్లలు వివిధ వ్యాధుల బారిన పడకుండా సకాలంలో స్పందించి, మంచి వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. అలాగే లింగ వివక్షత చూపరాదని తెలియపరిచారు. జిల్లా బాలల పరిరక్షణ ప్రతినిధి డి. లోవరాజు మాట్లాడుతూ గ్రామాలలో బాల్యవివాహాలు గురించి, గర్భ నిర్ధారణ పరీక్షలు గురించి మరియు అక్రమ దత్తతలు వలన చర్యలు, మైనర్ వయసులోనే పెండ్లి చేయడం వలన జరుగు అనర్థాలను తెలియపరచడం జరిగింది. అదేవిధంగా మాతృ మరణాలు శిశు మరణాలు జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న, ఎంహెచ్ఈఓ కెవి రమణ, ఎంఎల్ హెచ్ పీ లు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

సుమేధాలో ఆకట్టుకున్న సైన్స్ ప్రాజెక్టులు

విశాలాంధ్ర - పరవాడ : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని పరవాడ ఎంఈవోలు దివాకర్, సాయి శైలజ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సుమేధా విద్యానికేతన్ లో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను వారు ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పై మక్కువ కలిగి అందులో రాణించాలని తెలిపారు. విద్యార్థులు చేసిన పలు ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన నమూనాల ప్రదర్శనపై విద్యార్థులను విద్యాశాఖ అధికారులు ప్రశంసించారు. కాగా యురేకా ఎక్స్ పో పేరుతో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించేందుకు విద్యార్థులు, సందర్శకులు భారీగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో సుమేధా విద్యానికేతన్ కరస్పాండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు ఫోక్సో యాక్ట్, పలు చట్టాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - యలమంచిలి : పట్నంలోని స్థానిక గురజాల డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఫోక్సో యాక్ట్ గురించి, పలు చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి పి.విజయ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోక్సో చటంపై ప్రతి విద్యార్థి అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం పలు రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ కే సావిత్రి, కాలేజీ ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఆశా వర్కర్లు, పానల్ లాయర్స్ బార్ ప్రెసిడెంట్ డి నూకరాజు, డి.వి.ఎన్ రావు, కోర్టు సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.